సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

78932 44734

నంబర్‌ను సంప్రదించండి

‘పశ్చిమ’ ప్రగతికి పెద్దపీట

ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఆడారి



వెంకటాపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్, బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నామని ఎంఎస్ ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సా ర్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ చెప్పారు. జీవీఎంసీ 91, 92 వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు బుధవారం ఆయన జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావుతో కలిసి శంకుస్థాప నలు చేశారు. తొలుత ఎస్సీబీసీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చాలా మేరకు పూర్తి చేశామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధితో పాటు సంక్షే మానికి పెద్దపీట వేశారన్నారు. అంతేకాకుండా దేశం లో ఎక్కడా లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సేవలు ప్రజల వద్దకే తీసుకు వచ్చారని తెలిపారు. ఇంత మంచి నాయ కుడిని మళ్లీ మనం ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజక వర్గంలో వైఎ స్సార్‌సీపీ జెండా ఎగుర వేయాలని ఆనంద్‌కుమార్ కోరారు.

అభివృద్ధి పనుల వివరాలివీ..

- 92వ వార్డులో సాయిసంపత్ స్కూల్ నుంచి టింబర్ డిపో వరకు డ్రైనేజీ, కల్వర్టు పనులకు జీవీఎంసీ నిధులు రూ.10.57 లక్షలు.
- మేహాద్రి గెడ్డ కాలనీ వద్ద కమ్యూనిటీ హాల్ మరమ్మతులకు రూ.3.82 లక్షలు.
- ఎస్సీబీసీ కాలనీలో కాలనీలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల మరమ్మతులకు రూ.5 లక్షలు.
- అజంతా పార్క్ కాలనీలో పార్క్ కాంపౌండ్ వాలు, మరమ్మతులకు రూ. 5 లక్షలు.
- అజంతా పార్క్ కాలనీలో బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.7 లక్షలు.
- ఎస్సీబీసీ కాలనీలో సీసీ రోడ్, సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.12 లక్షలు.
- గోపాలపట్నం వుడా కాలనీలో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.18 లక్షలు.
- రూ.18 లక్షలతో ఎస్సీ బీసీ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం.
- మేహాద్రి గెడ్డ ప్రాంతంలో చర్చి వద్ద రహదారులు డ్రైన్ల నిర్మాణానికి రూ.19 లక్షలు.

91వ వార్డులో..

- బాజీ జంక్షన్ నుంచి గవర వీధి వరకు సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.5.20 లక్షలు.
- రామకృష్ణనగర్‌లో సీసీ రోడ్లు, డ్రైన్లు, కొండవాలు ప్రాంతంలో సీసీ మెట్ల నిర్మాణానికి రూ.19.80 లక్షలు, కమ్యూనిటీ హాల్ వద్ద వద్ద సీసీ రోడ్లు, డ్రైన్స్ నిర్మాణానికి రూ.19.10 లక్షలు వెచ్చించారు. ఈ పను లకు బాజీ జంక్షన్‌లో శంకుస్థాపన చేశారు. కార్యక్ర మంలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షులు అప్పలస్వామి నాయుడు, గుణిశెట్టి శ్రీనివాసరావు, ఏఈ వెంకట లక్ష్మి, జేసీఎస్ క్లస్టర్ ఇన్‌చార్జి గేదెల మురళీకృష్ణ, నాయకులు దేరెడ్ల సత్యనారాయణ, పి. వెంకట రమణ, కంపర కోటేశ్వరరావు, బల్ల రమణ, సాలాపు రమణ, కంపర రామకృష్ణ, మాధురి, నాగలక్ష్మి, నాగర త్నం, రాజ్యలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేస్తున్న జియ్యాని శ్రీధర్, కృష్ణ

మల్కాపురం: ఆంధ్రరాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు.ఇండస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం యాదవ సామాజికభవనం వద్ద రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆడారి ఆనం ద్‌కుమార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలి దిండి బద్రీనాథ్,వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ యాదవ్‌లతో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పం పిణీ చేశారు. మద్రాస్ నుంచి తెలుగు రాష్ట్రం ఏర్ప డడానికి నాటి మహానుభావులు చేసిన త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొణ తాల సుధ,గుండపు నాగేశ్వరరావు, క్లస్టర్ అధ్య క్షుడు అంగ రామ్‌ప్రసాద్, నాయకులు జీవీఎల్ నరేష్,పిలక రామ్మోహన్‌రెడ్డి (రాము)పెంటారా వు,పుర్రె అప్పారావుయాదవ్,రేవళ్ల సత్యనారాయ ణ,తోనంగి వెంకటరమణియాదవ్,అమరావతి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ విద్య: జీవీఎంసీ 52వ వార్డులో బుధవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. శాంతినగర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన వేడుకల్లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీఎస్ కృష్ణ కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియా డారు. ఆయన స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ రాష్ట్రాభివృ ద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోం దని పేర్కొన్నారు.

క్లుప్తంగా

సెంట్రల్ జోన్ టేబుల్ టెన్నిస్ టోర్నీ ప్రారంభం



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గీస్

గోపాలపట్నం: నేవల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లేబొరేటరీలోని పిచ్చయ్య ఇండోర్ స్టేడియం లో బుధవారం డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవల ప్‌మెంట్ ఆర్గనైజేషనల్(డీఆర్‌డీవో) సెంట్రల్ జోన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌ను ఎన్ఎస్‌టీ ఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గీస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో జోన్ పరిధిలోని 9 లేబొరేటరీల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఇది ఉద్యోగుల్లో మానసిక ఉల్లాసానికి దోహదపడు తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్ర వేత్తలు డాక్టర్ హెచ్ఎస్ దాస్, బొని రమేష్, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారికి పింఛన్ అందజేత



చిన్నారికి పింఛన్ సొమ్ము అందిస్తున్న సురేష్

మల్కాపురం: జీవీఎంసీ 60వ వార్డు పరిధిలో దీపిక అనే చిన్నారికి వార్డు కార్పొరేటర్ పి.వి. సురేష్ ఆ ప్రాంత వార్డు వలంటీర్‌తో కలిసి బుధవారం పింఛన్ అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన చిన్న వయసులోనే తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న దీపి కకు ప్రభుత్వం పింఛన్ మంజూరు చేయడంతో ఆ కుటుంబానికి కొంత ఊరట లభిస్తుంద న్నారు. చిన్నారికి రూ. 10 వేలు పింఛన్ డబ్బులు అందించారు.

సామాజికి భవన నిర్మాణానికి శంకుస్థాపన



కార్యక్రమంలో పాల్గొన్న వైజాగ్ చిల్డ్రన్ క్లబ్ ఫౌండర్ తదితరులు

మల్కాపురం: స్థానిక గుల్లలపాలెం వద్ద పేరం గ్రూప్ సహకారంతో ఆసరా చారిటబుల్ సొసైటీ సమన్వయంతో మహిళ కోసం సామా జిక భవనం నిర్మించనున్నారు. దీనికి సంబం ధించిన భూమి పూజ పనులు బుధవారం జరి గాయి. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పలపాల రఘు,సుజాత దంపతులు,ఆసరా చారిటబుల్ సొసైటీ ఈసీ మెంబరు బోజి త్రినాథ్,వైజాగ్ చిల్డ్రన్ క్లబ్ ఫౌండర్ డాక్టర్ కోరెడ్ల రమాప్రభ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు

మల్కాపురం: ట్రాఫిక్ నిబంధనలు పాటిం చడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టవ చ్చునని ట్రాఫిక్ సీఐ తులసీదాస్, లా అండ్ ఆర్డర్ సీఐ జీడీ బాబు అన్నారు. ట్రాఫిక్ నియమావళిపై బుధవారం మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు దాటేటప్పుడు రోడ్డుకు ఇరువైపుల వాహనాలు వస్తున్నాయో లేదో చూసుకోవాలన్నారు.సిగ్నల్ పడిన తర్వాత జీబ్రాపై మాత్రమే రావాల న్నారు. పరిమితికి మించి ప్రయాణికులు ఉన్న ఆటోలో ప్రయాణం ప్రమాదకరమని,అలాగే ద్విచక్ర వాహనాలపై అతి వేగం పనికి రాదన్నా రు.ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఆనందంగా జీవనాని సాగించాలని సూచించారు.కార్యక్ర మంలో ట్రాఫిక్ ఎస్ఐ సుదర్శన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా! లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!

సంప్రదించవలసిన నెంబరు

వైజాగ్ వెస్ట్

✆ 8978872250

కాపు కల్యాణ మండపం పనుల పరిశీలన



కాపు కల్యాణ మండపం నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఆడారి ఆనంద్ కుమార్, బెహరా తదితరులు

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డు పద్మనాభన గర్‌లో చేపట్టిన కాపు కల్యాణ మండపం పనులను బుధవారం వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు పరిశీలించారు. గత ప్రభుత్వంలో మంజూరై నిధులు విడుదల చేయక నిలిచి పోయిన కాపు కల్యాణ మండపాన్ని తిరిగి ప్రారంభించేందుకు ఆడారి ఆనంద్ కుమార్ కృషి చేశారు. దీంతో కొత్తగా మళ్లీ నిధులు మంజూర య్యాయి. పాత కాంట్రాక్టర్‌కు బకాయి జమ చేసి కొత్తగా నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ గత ప్రభుత్వం ఎన్నికల ముం దు శిలాఫలం వేసి కాపులను మోసం చేసిందన్నారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత గెలిచిన ఎమ్మెల్యే దీని గురించి మర్చి పోయారన్నారు. తన దృష్టికి సమస్య తీసుకు వచ్చిన వెంటనే రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టామని తెలిపారు. ఈ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారు లకు సూచించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, కాపు సంఘ నాయకులు పెదబాబు, కంపర సత్తిబాబు, స్థానికులు రామకృష్ణ, కోటేశ్వరరావు, దవళ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమానికి కృషి

మల్కాపురం: యాదవుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు.ఇటీవల నూతనం గా ఎంపికైన శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం పాలక వర్గ సభ్యులు బుధవారం ఆనంద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని అభినందించి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి యాదవులు అండగా నిలవాలని కోరారు.

నిర్మాణంపై విచారణ

మల్కాపురం: జీవీఎంసీ 61వ వార్డు మల్కాపురం గ్రామ కంఠానికి చెందిన కొంత స్థలంలో నిర్మిస్తున్న భవనాన్ని బుధవారం జోన్-5 టౌన్ ప్లానింగ్ అధికా రులు పరిశీలించారు. నిర్మాణానికి కారకులైన వారితో అధికారులు మాట్లాడారు. నిర్మాణంపై వివరణ ఇవ్వాలని లేకుంటే తొలగించాల్సి వస్తుందని హెచ్చ రించారు. ఇటీవల మల్కాపురంలో జరిగిన జగ నన్నకు చెబుదాం కార్యక్రమంలో ఈ నిర్మాణంపై యాదవ సంఘం ప్రతినిధులు జాయింట్ కలెక్టర్ విశ్వ నాథన్‌కు ఫిర్యాదు చేశారు. జేసీ ఆదేశాల మేరకు బుధవారం పరిశీలించారు. ఆ స్థలం గ్రామకంఠమా.. ప్రైవేట్ స్థలమా అన్నదానిపై విచారించారు.

వీరుల త్యాగం వృథా కానివ్వం

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు నినాదంతో సాధించుకున్న పరిశ్రమను చేజార్చుకో బోమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. నాటి వీరుల త్యాగాన్ని వృథా కానివ్వమన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో 993వ రోజు బుధవారం బ్లాస్ట్‌ఫర్నేస్ విభాగ కార్మికులు పాల్గొ న్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగ సంస్థగానే కొన సాగిస్తామని కేంద్రప్రభుత్వం ప్రకటన చేసేవరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఇంటి నిర్మాణానికి ఆడారి చేయూత



ఇంటి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సుధ

మల్కాపురం: వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ గొప్పమ నసు చాటుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇంటి నిర్మాణం చకచకా చేయిస్తున్నారు. వివరాలివీ.. జీవీ ఎంసీ 61వ వార్డు పరిధి ప్రియదర్శినికాలనీ ప్రాం తానికి చెందిన పెంటారావు నిరుపేద. పూర్తిగా శిథి లావస్థకు చేరిన ఇంట్లో కాలం వెల్లదీస్తున్నాడు. అయితే ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రియదర్శినికాలనీ వచ్చిన వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పెంటారావు దీన పరిస్థితి చూసి చలించారు. వెంటనే స్పందించి తన సొంత నిధులతో పెంటారావుకు ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. సుమారు రూ. 1.50 లక్షలతో ఇంటి పనులు చేపడుతున్నారు. ఆ పనులను వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ దగ్గరుండి పర్యవేక్షి స్తున్నారు.బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఇంటి వద్దకు వెళ్లి పనులు పరిశీలించి పెంటారావు యోగక్షేమాలు తెలుసుకున్నారు.

మహిళలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: జీవీఎంసీ 91వ వార్డు 480 సచివా లయం పరిధిలోని ఆర్పీలు, పొదుపు సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు గోపాలపట్నం కుమారి కల్యాణ మండపంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమంలో సంక్షేమం అభివృద్ధి సమపాళ్లో పరుగులు తీస్తోంద న్నారు. వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ దీపావళి సందర్భంగా మహిళలకు ఈ చీరలు అందించారని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని గెలిపిం చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి బహు మతిగా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉంద న్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివారావు, అప్పలస్వామి నాయుడు,నాయకులు పొట్నూరు శంకరరావు, నాగేశ్వరరావు, వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా పింఛన్ల పంపిణీ

జోన్-5లో 83 శాతం పూర్తి



కంచరపాలెంలో లబ్ధిదారుకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ సాయి, గృహసారథి రమేష్

కంచరపాలెం: జీవీఎంసీ జోన్-5 పరిధిలో బుధవారం వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్య క్రమం చురుగ్గా చేపట్టినట్లు జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ తెలిపారు. ఉత్తర, పశ్చిమ నియో జవర్గాల పరిధిలోని 24 వార్డులకు సంబంధించి టీపీఆర్‌వో ఏపీడీ, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీల నేతృత్వంలో వృద్ధులు, దివ్యాంగులు, వితంతు వులు, డయాలసిస్ రోగులు, ఇతరత్రా పింఛన్లను వలంటీర్లు అందజేసినట్లు చెప్పారు. వేకువజాము నుంచే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్ము అం దించారన్నారు. జోన్-5కు సంబంధించి మొత్తం 26,929 మంది పింఛదారులకు గానూ 22,365 మందికి పంపిణీ చేశామన్నారు. తొలి రోజు సుమారు 83 శాతం పెన్షన్ పంపిణీ పూర్తి చేసినట్లు యూసీడీ ఏపీడీ అధికారి పద్మావతి తెలిపారు. ఇళ్లకే కాకుండా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పెన్షనర్ల వద్దకు వెళ్లి వారికి పింఛన్ నగదును అం దించారు. శుక్రవారానికి 100 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జెడ్సీ కృష్ణ తెలిపారు. జోన్-5 ఏపీడీ అధికారులు, సచివాలయ సిబ్బం ది, వలంటీర్లు పూర్తి స్థాయిలో పనిచేయాలని ఆదే శించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన గృహసారథికి పరామర్శ



బాలకృష్ణను పరామర్శిస్తున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు

సింధియా: ఇటీవల గాజువాకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎస్సీ సెల్ ప్రెసిడెంట్, వైఎస్సార్‌సీపీ గృహసారథి బాలకృష్ణను బుధ వారం 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వర రావు అతడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కాల నీలోని ప్రతి సమస్యను తన భుజాన వేసుకుని సేవ చేయడంలో బాలకృష్ణ ముందుంటాడని, అటువం టి వ్యక్తికి రోడ్డు ప్రమాదం జరగడం బాధకరమ న్నారు. బాలకృష్ణ త్వరగా కోలుకుని తిరిగి సేవ చేయాలని కార్పొరేటర్ ఆకాంక్షించారు. బాలకృ ష్ణను పరామర్శించిన వారిలో వరపల మహేష్, ఇతర కార్యకర్తలు ఉన్నారు.

కష్టపడితే విజయం తథ్యం

- అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్



శిక్షణ అధికారులను సత్కరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటీడీఏ పీవో అభిషేక్

పెందుర్తి: అంకితభావంతో కష్టపడి సాధన చేస్తే అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారని అల్లూరిసీతారా మరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. వేపగుంటలోని గిరిజన శిక్షణ సంస్థలో ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన యువతకు అందిస్తున్న సివిల్స్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్స్ చదువుతున్న విద్యార్థుల విజయాలు మిగిలిన యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్ష లకు సన్నద్ధమయ్యే యువతకు క్రమశిక్షణ, అంకిత భావం ముఖ్యమ న్నారు. సమయం ఉన్నప్పుడు ఆంధ్రా మెడికల్ కళాశాలలోని లైబ్రరీని సందర్శించి అక్కడ వైద్య విద్యార్థులు చదువు తున్న విధానాన్ని పరిశీ లించాలని సూచిం చారు. సామాజిక మాధ్యమాలు, సెల్‌ఫో న్లకు దూరంగా ఉండా లన్నారు. ప్రతీ రోజూ పత్రికలను ఒక పాఠ్యాంశంగా చూడాలన్నారు. ఐటీడీఏ పీవో వి.అభిషేక్ మాట్లాడుతూ ప్రభుత్వ కొలువులు సాధించడమే లక్ష్యంగా యువత ముంద డుగు వేయాలని చెప్పారు. ఐటీడీఏ అందిస్తున్న ఉచిత సివిల్స్ శిక్షణను సద్వినియోగం చేసుకో వాలని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 65 మంది యువతను ఎంపిక చేసి 9 నెలల శిక్షణ అందిస్తున్నా మన్నారు. శిక్షణకు సహకరిస్తున్న గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు ఐ.కొండలరావు, ఏటీడ బ్ల్యూవోలు ఎల్.రజని, అఖిలారెడ్డిలను ఘనంగా సత్కరించారు. అనంతరం శిక్షణకు ఎంపికైన విద్యార్థుల డార్మెటరీని ప్రారంభించారు. 21వ సెం చరీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ అధినేత ధరణి, పలు వురు అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో పేదలకు భరోసా

- వైఎస్సార్‌సీపీ ‘పశ్చిమ’ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్
- వైద్య శిబిరాలకు విశేష స్పందన



62వ వార్డులో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్



52వ వార్డు వైద్య శిబిరంలో మందుల కిట్ అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్



56వ వార్డు శిబిరంలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

సింధియా: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదల వైద్యానికి భరోసాగా నిలిచిందని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 62వ వార్డు గాంధీజీ వీధి యూపీహెచ్‌సీ పరిధిలోని ప్రజలకు బుధవారం కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆడారి ప్రారంభించి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథ కంలో పేదలు తమకు నచ్చిన నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే సౌలభ్యాన్ని ప్రభుత్వం కలి ్పంచిందన్నారు. ప్రభుత్వాస్పత్రులను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేసి, పేదలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రజల జీవనశైలి మార్పులతో దీర్ఘకాలిక వ్యాధులు పెరుగు తున్నాయని, ఇలాంటి తరుణంలో ముందుగానే వ్యాధులను గుర్తించి సరైన వైద్య సహాయం అం దిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సీఎం వైఎస్ జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొం దించారన్నారు. వైద్య శిబిరానికి హాజరైన సుమారు 500 మందికి ఆడారి ఆనంద్‌కుమార్ సహకారంతో భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కార్యక్రమం లో వార్డు కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, జీవీ ఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది, వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

విశాఖ విద్య: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరా లను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కోరారు. 52వ వార్డులో నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్.కృష్ణతో కలిసి ఆయన పరిశీ లించారు. ప్రతి ఒక్కరికీ కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందించాలనే ఉన్నత లక్ష్యంతో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్పెషలిస్ట్ డాక్టర్లు శిబిరాలకు వచ్చి సేవలు అందిస్తున్నం దున కాలనీల్లో అవసరమైన ప్రజలు వైద్య పరీ క్షలు చేయించుకోవాలని సూచించారు. దీనిపై ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురికి మందుల కిట్లను అందజేశారు. శిబిరం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సహకారం తో భోజనం సదుపాయం కల్పించారు.

ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు ఆర్పీ పేట-1 సచివాలయానికి సంబంధించి గవర కంచరపాలెం కమ్యూనిటీ హాల్‌లో బుధవారం నిర్వహించిన జగ నన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టార న్నారు. అనంతరం వైద్య పరీక్షలను, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రదర్శించిన పౌష్టికాహార స్టాల్‌ను ఆడారి పరిశీలించారు. సుమారు 227 మంది రోగు లకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులు పంపిణీ చేసినట్లు జ్ఞానాపురం యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వినీల తెలి పారు. కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-5 కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎ.సునీల్‌కు మార్, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు ఆడారి శ్రీను, 52, 56, 57 వార్డుల క్లస్టర్ ఇన్‌చార్జి పల్లా ఎరి ్నకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జె.రమేష్, పార్టీ నాయకులు సర్వసిద్ధి సాయిలత, రాజ్యం, సురేష్, మజ్జి నూకరాజు, శ్యాముల్, రమేష్, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, సుశీల, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

కూర్మన్నపాలెం: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నవంబర్ 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థి, యువజన సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ మేరకు విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద రాష్ట్ర వ్యాప్త బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించాలని కోరారు. పోరాట కమిటీ నాయ కులు మాట్లాడుతూ నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంతో పాటు నాడు విశాఖ ఉక్కు ఉద్యమంలో విశాఖ నగరంలోని ఒక విద్యార్థి కాల్పులకు మరణించారని గుర్తు చేశారు. ఉక్కు ఉద్యమంపై ప్రజలు, విద్యా ర్థులు, యువజనులు కలిసి ఉద్యమిస్తే ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకుంటాయన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల ప్రతినిధులు యు.ఎస్.ఎన్.రాజు, ఎల్.జె.నాయుడు, ఎస్.ఎస్.పవన్, జైజాన్సన్‌బాబు, అఖిలేష్, లెనిన్‌బాబు, అభిశ్రీ తదితరులతో పాటు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.అయోధ్యరామ్, డి.ఆదినారాయణ, నీరుకొం డ రామచంద్రరావు, వైటీ దాస్, సిహెచ్.సన్యాసిరావు, బొడ్డు పైడిరాజు, డి.సురేష్‌బాబు, బ్లాస్ట్‌ఫర్నేస్ కార్మికులు పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

వైజాగ్ వెస్ట్

✆ 9912222753, 9705933394

Office mail : sakshiadvtvsp@gmail.com